01ATP18F_01ATP18F.qxd 18-01-2023 PM 10:58 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 19 జనవరి 2023 పేజీలు : 04


# అంగరంగ వైభవంగా పెద్దమ్మతల్లి జాతర

## -తోపుదుర్తి విందుకు భారీగా జనం -జనసంద్రమైన తోపుదుర్తి





-హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పి చైర్మన్, మేయర్ ఇతర ప్రజా ప్రతినిధులు







తోపుదుర్తి విందు కార్యక్రమంలోని దృశ్యాలు







అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలంలోని తోపుదుర్తి గ్రామంలో బుధవారం పెద్దమ్మతల్లి ఊరుదేవర అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ వందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. వేలాది మంది తరి రావడంతో తోపుదుర్తి గ్రామం జనసంద్రమైంది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తిచంద్రశేఖర్‌రెడ్డి, ఇతరకుటుంబ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలగలేదు. వేల సంఖ్యలో కార్లు, జీపులు, బైకులు వచ్చినా ఎక్కడికక్కడే పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఉదయం 9:30 గంటల నుంచే భోజనాలు ప్రారంభమయ్యాయి. మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, పెనుకొండ ఎమ్మెల్యే శంకరనారాయణ, పుట్టపర్తి శ్రీధర్‌రెడ్డి, కదిరి సిద్దారెడ్డి, తాడిపత్రి పెద్దారెడ్డి, గుంతకల్లు వెంకటరామిరెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, ఎమ్మెల్సీలు ఇక్బాల్, శివరామిరెడ్డి, ఎస్పీ పక్కీరప్ప, వైఎస్ఆర్‌సిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పరిషత్ చైర్మన్‌బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, అహుడీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, ఉర్దూ అకాడమీ చైర్మన్ అహ్మద్ ఏపి ఆగ్రో చైర్మన్ నవీన్‌నిశ్చల్, వైకాపా నాయకులు మీసాల రంగన్న, చవ్వా రాజశేఖర్‌రడ్డి, ధనుంజయ యాదవ్‌లతోపాటు డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, తహశీల్దారులు, ఎంపిడిఓలు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. అలాగే రాప్తాడు నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో పాటు జిల్లాలో జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజాభివృద్ధికి పాటుపడ్డ మహోన్నతుడు ఎన్టీఆర్ : పెరుమాళ్ళ

## - పామిడిలో పోటాపోటీగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు



ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న పెరుమాళ్ళ.

పామిడి, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని పురష్కరించుకుని బుధవారం ఆపార్టీ శ్రేణులు పోటాపోటీగా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి నాయకులు, అభిమానులతో కలిసి కొత్తబస్టాండ్ నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు చిన్నపాటి ఎన్టీఆర్ విగ్రహాన్ని వాహనం ఉంచి పూల వర్షం కురిపిస్తూ భారీ కాన్వాయ్‌తో ప్రదర్శనగా తరలివచ్చి విగ్రహానికి పాలాభిషేకం చేపట్టి పూలమాలలతో నివాళులు అర్పించటం గమనార్హం. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ సినిమా రంగంలో ప్రత్యేకమైన గుర్తింపును సంపాందించి రాజకీయాల్లో అనతికాలంలోనే ముఖ్యమంత్రి పదవిని అధిరోహించిన ఎన్టీఆర్ ప్రజాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహోన్నతుడని కొనియాడారు. నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ఎన్టీఆర్ చేసిన సేవలు రాజకీయాలకే వన్నె తెచ్చాయన్నారు. అప్పటి కాంగ్రెస్ అరాచక పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల అభిమానంతో ఎన్టీఆర్ అధికారాన్ని చేపట్టడం జరిగిందని తెలియజేస్తూ మద్యపాన నిషేదం, రెండు రూపాయలకు కిలో బియ్యం ఇతరత్ర పథకాలను తీసుకొచ్చి నిరుపేదల సంక్షేమానికి పాటుపడ్డ మహానేత ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేస్తూ ప్రజాసంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న చంద్రబాబునాయుడుకు ప్రజలంతా అండగా నిలుస్తూ ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వాసు పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

### పేదరికాన్ని పారద్రోలటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం

నిరుపేదాన్ని పారద్రోలటమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు పెరుమాళ్ళ జీవానందరెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురష్కరించుకుని శ్రీ భోగేశ్వరస్వామి దేవాలయం సమీపంలో ఉన్నటువంటి యాచకులు, పలువురు వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత దేవుని సేవకు, నిరుపేదలను ఆదుకోవటానికి వినియోగించటం ద్వార పరమశివుని కృఫ మనపై కొంతవరకైనా ఉంటుందని తోటి వారికి తోడ్పాటును అందించినప్పుడే మానవ జన్మకు సార్థకం ఏర్పడుంతుదని వెల్లడించారు.



వృద్దులకు దుస్తులను పంపిణీ చేస్తున్న పెరుమాళ్ళ.

### పిజేఆర్ ట్రస్టు క్యాలెండర్ల పంపిణీ

పిజేఆర్ ట్రస్టు రూపొందించిన 2023 నూతన క్యాలెండర్లను పట్టణంలోని పోలీసులు, వస్త్ర వ్యాపార దుఖానాలు, వ్యాపారస్థులకు, టీ స్టాళ్ళకు పెరుమాళ్ళ జీవానందరెడ్డి అందజేశారు. ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రజాప్రయోజనాల కోసం పిజేఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలను చేపడుతూ ఆపదలో ఉన్నవారికి ఎళ్ళవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, రూరల్ పట్టణ కన్వీనర్లు ముసలిరెడ్డి, రామకృష్ణ, కార్యదర్శులు పల్లె శ్రీనివాసులు, వడ్డేశివ, జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్, మైనార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, జిల్లా కార్యదర్శి మహమ్మద్‌రఫీ, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణస్వామి, జింకల సంజీవకుమార్, రామగిరి ఆనంద్‌బాబు, హమాలి గోపాల్, కరూరు శివశంకర్, శ్రీరాములు, టి.టి.రమణ్‌రావు, కుమార్, రంగముని, సూర్యనారాయణ, వెంకటేష్, మారుతీరెడ్డి, రామలింగారెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, రామాంజనేయులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమయ్యేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వారధిగా మారింది



పూలమాలతో ఘనంగా స్వాగతం పలుకుతున్న వార్డు ప్రజలు

కదిరి, జనవరి 18 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజలతో మమేకమై వారి సమస్యలను నెరవేర్చేందుకు వారదిలా తోడ్పాటునిస్తోందని కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంలో బుధవారం రాజేంద్రప్రసాద్, లాల్ బహదూర్‌శాస్త్రి, వాణి, సాయిబాబా గుడి వీధులు, మోహియార్ నగర్, రామకృష్ణ ద్యాన మందిరం వీధులలో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహజంచారు. ఈసందర్భంగా వారు ప్రజలు, ప్రజా ప్రతనినిధులు పూలమాలలు వేసి మంగల హారతులతో ఘన స్వాగతంపలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి గడపను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గురించి అడిగితెలుసుకునా్రు. వార్డుల్లోని సమస్యలను తెలుసుకుని అక్కడ ఉన్న అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలను అధికారులతో మాట్లాడి వేగవంతంగా పరిష్కరించాలని సూచించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే దృష్టికి కొన్ని సమస్యలను తీసుకురాగా సిమెంట్‌రోడ్లు, డ్రైన్లు వేయించాలని ఎమ్మెల్యేని కోరారు. అవసరమైన చోట సిమెంట్‌రోడ్లు, డ్రైన్లు వేయడానికి ఎస్టిమేట్ సిద్దం చేయాలని మున్సిపల్ ఇంజినీర్‌కు ఆదేశించారు. అలాగే పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని కోరగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని విఆర్‌ఓను ఆదేశించారు. అదే విధంగా విద్యుత్ స్తంభాలు అదనంగా ఏర్పాటు చేయాలని కోరగా ట్రాన్స్‌కో ఇంజినీర్‌తో మాట్లాడి వేయిస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కదిరి మున్సిపల్ ఫరిధిలోని రాజేంద్రప్రసాద్ వీధిలోని సచివాలయ పరిధిలోని మున్సిపల్ వైస్ చైర్మన్‌రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఏవైతే కార్యక్రమాలు విరివిగా చేపట్టారో అవి ప్రజలకు ఏ విధంగా చేరువయ్యాయో తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. రాష్ట్రంలో ఓ వైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే రోల్ మాడల్ రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ వాలెంటర్ వ్యవస్థను ఏర్పాటు చేసి నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి ఇంటి వద్దకే చేరవేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న విశేషమైన అభివృద్దిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ముఖ్యమంత్రి జగన్‌పై లేని పోని ఆరోపణలతో బురదజల్లేకార్యక్రమాన్ని చేస్తున్నారన్నారు. వీటన్నింటినీ ప్రజలు ఎవరూ నమ్మవద్దని వారు చేస్తున్న ఆగడాలను తిప్పికట్టాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని విస్తృతమైన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి తీసుకెళ్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపి కర్నల్ నిజాం, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, కమిషనర్ శ్రీహరిబాబు, వైస్ చైర్మన్ కొమ్ముగంగాదేవి, ఎస్ఎండి ఇస్మాయిల్, టిఎం మైనుద్దీన్, కౌన్సిలర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, ఇస్మాయిల్, ప్రణీత్‌రెడ్డి, కిన్నెర కళ్యాణ్, మురళీ, కాశీం, కన్వీనర్ ఓం ప్రకాష్, టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని కీర్తి పతాకానికి ఎగరవేసిన ఘనత తారక రామారావుదే

## - మాజీ ఎంపి నిమ్మల, మాజీ ఎమ్మెల్యే కందికుంట

కదిరి, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రంచ వ్యాప్తంగా కీర్తి పతాకానికి ఎగురవేసిన ఘనత తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్‌కే దక్కిందని, మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్పలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్‌కార్యాలయం వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారిని చట్టసభల్లోకి పంపిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ముఖ్యంగా నిరు పేదల, మధ్య తరగతి కుటుంబాలకు రూ.2కే కిలో బియ్యం పథకం అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారని వారు తెలిపారు. ఇదే సందర్భంలో కందికుంట ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా తేరు బజారులోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో టిడిపి శ్రేణులు, ప్రజల భాగస్వామ్యంతో పెద్దఎత్తున మెగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ పట్టణ అధ్యఉలు డైమండ్ ఇర్ఫాన్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి రాజశేఖర్‌బాబు, ఇమ్రాన్, కౌన్సిలర్ అల్ప్వాముస్తఫా,కళ్యాణ్, మోపూరి శెట్టి చంద్రశేఖర్, ఎర్రమనేని గంగమనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# త్రికరణ శుద్ధిగా ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

## - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - ఘనంగా 27వ వర్ధంతి వేడుకలు

## - రక్తదానం, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, అన్నదాన కార్యక్రమం



నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త

త్రికరణ శుద్దిగా ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగిద్దామని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరిపేర్కొన్నారు. బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధంతిని పురస్కరించుకుని నగరంలో ఘనంగాకార్యక్రమాలునిర్వహించారు. తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఉదయం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలోపార్టీ శ్రేణులు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ తర్వాత జూనియర్ కళాశాల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శిల్పారామం ఎన్టీఆర్ విగ్రహానికి రాజీవ్‌కాలనీ ప్రజలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ అన్న నినాదంతో 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, గృహాలు ప్రవేశ పెట్టారన్నారు.

### ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు అన్నదాన కార్యక్రమం:

తెలుగు దేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 500 మంది రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి ఎదుట అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు అన్నదాన కార్యక్రమంలోపాల్గొన్నారు.

### లలిత కళాపరిషత్‌లో రక్తదాన శిబిరం :

స్థానిక లలిత కళాపరిషత్‌లో బ్లడ్ క్యాంపు నిర్వహించారు. పెద్ద ఎత్తున పార్టీశ్రేణులు అభిమానులు, కార్యకర్తలు హాజరై రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ మాజీ ఎమ్మెల్యేకృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 200 మంది రక్తదానం చేశారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు గణేష్ డాన్స్ అకాడమి ద్వారా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, డాక్టర్ సెల్‌రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మిప్రసాద్, వాణిజ్య విభాగం కార్యదర్శి కూచి హరి, తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, యాదవ్, సిమెంట్ పోలన్న, మాజీ కార్పొరేటర్లు సరళ, షరీనా, అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, గాండ్ల విశాలాక్షి, గుర్రంనాగభూషణ, ముక్తియార్, గోపాల్‌గౌడ్, సుధాకర్ యాదవ్, రాయల్ రఘు, బొమ్మినేని శివ, అజీజ్, శ్రీనివాస్‌చౌదరి, సున్నం శ్రీనివాసులు, కృష్ణవేణి, కవిత, సుజాతమ్మ, రమాదేవి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, ఆయేషా, తదితరులు పాల్గొన్నారు.

# రేంజ్ రోవర్ వాహనాన్ని కొన్న గోనుగుంట్ల

## - ఏపిలో మొదటిది - విలువ నాలుగు కోట్లు

అనంతపురం, జనవరి 18 ప్రభాతవార్త బ్యూరో

ఆయన ఏం చేసినా కొత్తగానే ఉంటుంది. కొత్త కార్యక్రమాలు చేపట్టాలన్నా.. సరికొత్త ఆలోచనలతో ముందుకెళ్లాలన్నా.. ఇలా అన్నింట అందరికంటే రెండు అడుగులు ముందే ఉంటారు. ఇంకా చెప్పాలంటే సేవ చేయాలన్నా.. తనను నమ్ముకున్న వారికి ఆపన్న హస్తం అందించాలన్నా ఆయనకు ఆయనే సాటి ఆయనే గోనుగుంట్ల సూర్యనారాయణ. ఆయన ఆది నుంచి ఎప్పటికప్పుడు కొత్తగానే ఆలోచిస్తూ వస్తున్నారు. తాజాగా ఆయన ఖాతాలో కొత్త ఒరవడి నమోదైంది. వెహికల్ లాండ్ రోవర్ కంపెనీకి చెందిన రేంజ్ రోవర్ వాహనాన్ని కొనుగోలు చేశారు. ఆ వాహనం విలువ అక్షరాలా నాగులు కోట్లరూపాయలు. ఆంధ్రప్రదేశ్‌లో రేంజ్ రోవర్ వాహనం ఇదే మొట్టమొదటిది కావడం గమనార్హం. అత్యంత నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రేంజ్‌రోవర్ వాహనం రూపుదిద్దుకుంది. తెలుపు రంగుకు ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తారంటారు. తాను ధరించే దుస్తుల్లోను తెలుపుకే ప్రాధాన్యమిస్తూ, ఇప్పుడు తాజాగా రేంజ్ రోవర్ వాహనంకొనుగోలులో కూడా తెలుపు రంగులో ఉన్న వాహనాన్నే కొనుగోలు చేశారు. అందుకే గోనుగుంట్ల సంథింగ్ స్పెషల్.



రేంజ్‌రోవర్ వాహనంతో గోనుగుంట్ల సూర్యనారాయణ

## తెలుగుజాతి గౌరవాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన వ్యక్తి ఎన్టీఆర్

**- టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి**


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** మండలంలోని గరుడాపురం గ్రామంలో చెరువు కట్టపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు జాతి ముద్దుబిడ్డ, సామాన్యులకు సైతం రాజకీయాలను పరిచయం చేసి తన ఔన్నత్యాన్ని చాటుకున్న వ్యక్తి భౌతికంగా దూరమై 27 సంవత్సరాలు గడిచినా నేటికీ ఆయన చూపిన మార్గం, ఆయన చేసిన అభివృద్ధి నేటికీ మార్గదర్శకం. అలాంటి మహానుభావుడి వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి ఉన్నంతోపాటు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు చౌళం మల్లికార్జున, కర్లకుంట రామాంజినేయులు, యువ నాయకుడు డాక్టర్ ఉన్నం మారుతిచౌదరి, ఉన్నం ఉదయ్‌భాస్కర్‌చౌదరి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ అర్జీ శివశంకర్, మండల పార్టీ అధ్యక్షులు గొళ్ల వెంకటేషులు, డైరెక్టర్ డికె రామాంజినేయులు, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని మంజునాథరెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గోర్ల గోవిందురాజులు, తెలుగు యువత అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, మాజీ ప్రధాన కార్యదర్శి తలారి సత్తి, మాజీ సర్పంచు కొత్తపల్లి గోవిందరెడ్డి, గడ్డం రామాంజినేయులు, మల్లిపల్లి నారాయణ, షామీర్, కర్లకుంట ఆంజినేయులు, మునీర్, గొళ్లరాము, మహేష్, బండి గోపాల్, నీలకంటప్ప, సునీల్, మంజునాథరెడ్డి, పాలబండ్ల రామన్న, శివన్న, కాపర్లాపల్లి ఓబులేసు, సన్నమల్లప్ప, ఆర్.ఆంజినేయులు, యర్రంపల్లి సత్తి, దాసరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్టీఆర్ గారినే అనుసరిస్తున్నాయి

**- తేదేపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు**


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** భారతదేశంలో అన్ని రాజకీయ పార్టీలు స్వర్గీయ ఎన్టీఆర్ బాటలోనే ప్రయాణించేలా రాజకీయం చేశారని బుధవారం అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాదినని ఉమామహేశ్వర నాయుడు కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గం ఎన్టీఆర్ భవన్‌లో ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. జై ఎన్టీఆర్ అంటూ నినాదాలతో కార్యకర్తలు మార్మోగించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ.. భారతదేశ రాజకీయాల్లో పెద్దాయన తారక రామారావు కొత్త ఒరవడిని సృష్టించారని పేర్కొన్నారు. అన్ని జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వైపు మొగ్గు చూపటం ఎన్టీఆర్ హయాం నుంచి ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సూర్యచంద్రులు జగతికి వెలుగు.. అన్న ఎన్టీఆర్ ఆంధ్రదేశానికే వెలుగు

- కుందుర్పిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు


ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కుందుర్పి, జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం, టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు సూచనల మేరకు బుధవారం విశ్వవిఖ్యాత, నట సార్వభౌముడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలు కుందుర్పిలో మండల తెలుగు దేశంపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులు రంగనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, ఎన్టీఆర్ అభిమానులు, విస్తృత స్థాయిలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, పార్టీ నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. భారతదేశ రాజకీయాలలోనే విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఎన్టీఆర్ ఘన చరిత్ర గురించి విశ్లేశించారు. ప్రజలే దేవుళ్లు.. ప్రజాస్వామ్యమే దేవాలయం అని భావించి, టిడిపిని స్థాపించి పార్టీని అధికారంలోకి తెచ్చి, అలనాటి శ్రీరాముని పాలనను ఆదర్శంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన నందమూరి తారక రామారావు ప్రజలకు అందించిన సామాజిక సేవల గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కమిటీ అధ్యక్షులురంగనాథ్, కుందుర్పి మండల టీడీపీ కన్వీనర్ జి.ధనుంజయ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ఎనుములదొడ్డి ప్రసాద్, యర్రగుంట శివలింగప్ప, రాష్ట్ర బిసి సాధికారక నాయకుడు యర్రగుంట ఆనంద్, అనంతపార్లమెంట్ కార్యదర్శి శ్రీనివాసులు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బసాపురం నాగరాజు, పార్టీ నాయకులు మల్లికార్జున, వైస్ ఎంపిపి జి.రవి, జిల్లా దండోరా అధ్యక్షులు వైబి.ఓబయ్య, కుందుర్పి బసప్ప, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వెట్టి హనుమంతరాయుడు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన టిడిపి నాయకులు నారాయణప్ప, నాగేంద్ర, మల్లావెంటేషులు, శీగలపల్లి, బాబు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామమూర్తి, మాజీ కోఆప్షన్ మెంబర్ తాహిర్ బాషా, కుందుర్పి మల్లికార్జున, తెలుగు యువత అధ్యక్షులు సత్తి, జంబులగుంపల విజయ్‌కుమార్, యాదవ్, రవి, శ్రీజాములు, నాగేష్, వీరనాయక్, ఐ టిడిపి చాంపియన్ బి.తిప్పేస్వామి, ఓబులేసు, దుర్గేష్, రంగప్ప, తిప్పేస్వామి, ఆపిలేపల్లి విరుపాక్షి, రామిరెడ్డి, బి.మర్రిస్వామి, బసవరాజు, బండి అంజినప్ప, ఓసి హనుమంతరాయుడు, నరసింహమూర్తి, ఐ టిడిపి ఛాంపియన్ వీరేష్ యాదవ్, జిఆర్ తిప్పేస్వామి, కురుబ ఆరుడప్ప, ఎస్.నారాయణస్వామి, నాగురాజు, లక్ష్మణమూర్తి, బాలరాజు, ఎం.మర్రిస్వామి, బంగారి బాబు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా టిడిపి ఘననివాళి


ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**చిలమత్తూరు, జనవరి 28 ప్రభాతవార్త**

ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని పాత పంచాయతీ కార్యాలయం వద్ద గల ఎన్‌టిఆర్ విగ్రహానికి స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌టిఆర్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పేద, మధ్య, బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆరాధ్యదైవం అయ్యారన్నారు. అదేవిధంగా తెలుగుజాతి కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రంగారెడ్డి, కొడికొండ బాలాజీ, అశ్వర్థప్ప, నల్లరాళ్లపల్లి నారాయణప్ప, గంగప్ప, ఐటిడిపి నాగరాజు, విశ్వనాథరెడ్డి, గంగప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారెమ్మ జాతరకు హాజరైన టిడిపి ఉపాధ్యక్షులు


జాతరకు హాజరైన టిడిపి ఉపాధ్యక్షులు

**కళ్యాణదుర్గం టౌన్, జనవరి 18 ప్రభాతవార్త :** మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన ఉటంకి రామాంజినేయులు ఆహ్వానం మేరకు బెలుగుప్ప మండలం రమనేపల్లి గ్రామంలో మారెమ్మ జాతరకు టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు చౌళం మల్లికార్జున, కర్లకుంట రామాంజినేయులు, యువనాయకుడు డాక్టర్ ఉన్నం మారుతి చౌదరి, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్జీ శివశంకర్, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మండల పార్టీ అధ్యక్షులు గొళ్ల వెంకటేషులు, పట్టణ పార్టీ అధ్యక్షులు శర్మాస్, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డికె.రామాంజినేయులు, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, గడ్డం రామాంజినేయులు, పాలబండ్ల రామన్న, మల్లిపల్లి నారాయణ, నీలకంటప్ప, కర్లకుంట ఆంజినేయులు, రామాంజినేయులు, తెలుగు యువత అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, నరసాపురం మురళీ, ఆర్‌కె వెంకటేషులు, సునీల్, సన్నమల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలపై సమావేశం


సమావేశమైన దృశ్యం

**లేపాక్షి, జనవరి 18 ప్రభాతవార్త :** ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన లేపాక్షి దుర్గా, పాపనాశేశ్వర, వీరభద్రస్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను యదావిధిగా కొనసాగిద్దామని బుధవారం జరిగిన సమావేశంలో గ్రామపెద్దలు తీర్మానించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఉత్సవ కార్యక్రమాలపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఒ నరసింహమూర్తి మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలు ఫిబ్రవరి నెలలో నిర్వహించడం జరుగుతుందని, అందుకు గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. వెంటనే గ్రామ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగిన విధంగానే శివరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు కృషి చేద్దామన్నారు. ఉత్సవాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామచంద్రరావు, రామాంజినేయులు, వెచ్చం రవీంద్రనాథ్, బాబు, ఆనంద్‌రెడ్డి, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఇస్పాత్‌లో చనిపోయిన కార్మికుని కుటుంబానికి 20 లక్షలు నష్ట పరిహారం అందించాలి

**- జిల్లా సీఐటియు అధ్యక్షురాలు నాగమణి**

**బొమ్మనహాళ్, జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని శాతవాహన ఇస్పాత్ కర్మాగారంలో విధి నిర్వహణలో సంక్రాంతి పండుగ రోజు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయిన బీహార్ రాష్ట్రానికి చెందిన విభేష్‌కుమార్ కుటుంబానికి యాజమాన్యం 20 లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు నాగమణి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆమె చరవాణి ద్వారా మాట్లాడుతూ.. కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు కార్మిక చట్టం ప్రకారం అందించాల్సిన సహాయ సహకారాలు అందించక పోవడంతో కార్మికులు ప్రమాదానికి గురవుతున్నారని కొంత మంది కర్మాగారంలోనే ప్రాణాలను కోల్పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో కార్మికులకు హెల్మెట్, బూట్లు, చేతి గ్లౌజులు అందించడం లేదని, దానికి తోడు కార్మికులకు పిఎఫ్, ప్రమాద భీమా కల్పించి ప్రతి ఒక్క కార్మికుడుకి ఆన్‌లైన్‌పేమెంట్ ద్వారా వేతనాలు అందించాలని, కార్మికునికి అవసరమైన, బలమైన ఆహారం వారి కుటుంబాలకు భీమా, వసతి సౌకర్యం కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండలంలోని సిఐటియు అనుబంధ సంఘాలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి


చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎల్‌బి నగర్‌లో టిడిపి నాయకుడు ధనుంజయ ఆధ్వర్యంలో సమైఖ్యాంధ్ర, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా టిడిపి జెండా కట్ట వద్ద రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టిడిపి జెండాను ఎగురవేసి వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్‌కి చేసిన సేవలను కొనియాడారు. రూ.2కే కిలో బియ్య ం, రాష్ట్రంలో మండలాల ఏర్పాటు, ప్రతినిరుపేదకు సొంత ఇళ్లు, తినడానికి ఆహారం ఉన్ననాడే రాష్ట్ర అభివృద్ధి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిడిపి మండలకన్వీనర్ బలరామిరెడ్డి, మోహన్, వెంకటేషులు, సైకిల్‌షాపు హనుమంతు, ఉద్దేహాళ్ నవీన్, సంజప్ప, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## స్పెషల్ మొబైల్ అధార్ ఎన్రోల్‌మెంట్ సేవలు డియల్‌డిఓ


సచివాలయ రికార్డులను పరిశీలిస్తున్న డియల్‌డిఓ

**బ్రహ్మసముద్రం జనవరి 18 ప్రభాతవార్త,:** మండలంలోని పోలేపల్లి, పిల్లలపల్లి, వేపులపర్తి గ్రామాలలో స్పెషల్ మెబాయిల్ ఎన్రోల్‌మెంట్ సేవలను ఈనెల 19 నుండి 24 తేదీవరకు నిర్వహించనున్నట్టు డీయల్‌డిఓ శంకర్ తెలిపారు మండలంలోని భైరసముద్రం, వేపులపర్తి గ్రామ సచివాలయంలో రికార్డులు తనిఖీ చేసి సచివాలయ సిబ్బంది హాజరును పరిశీలించారు అనంతరం మాట్లాడుతూ ప్రతిఒక్కరూ 10 గంటల లోపు బయోమెట్రిక్ తప్పని సరిగా వేయాలని సచివాలయంకు వచ్చిన ప్రజలతో మర్యాదగా మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు అందించాలని తెలిపారు.అనంతరం ఎంపిడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులతో ఏర్పాటు చేసిన సమావేశంకు హాజరై ఉద్యోగులు వారి విధులు వారికి అవసరమైన సదుపాయాలు వారిహక్కులను సచివాలయ ఉద్యోగులకు వారి విధులకు సంభందించిన సూచనలు తెలిపారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్బంగా రక్తదానం


రక్తదానం చేస్తున్న టిడిపి నాయకులు

**హిందూపురం, జనవరి 18 ప్రభాతవార్త :** మహానేత నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో బుధవారం వేడుకలు ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ప్రధాన కూడళ్లలో వున్న ఎన్‌టిఆర్ విగ్రహాల చుట్టూ ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా నాయకులు భారీ పూలమాలలను విగ్రహాలకు వేసి నివాళులు అర్పించారు. తదుపరి ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో 125 మంది రక్తదానం చేసినట్లు పార్టీ పట్టణాధ్యక్షులు రమేష్ తెలిపారు. హిందూపురం నుండి ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రిగా ఎన్‌టిఆర్ ప్రాతినిధ్యం వహించడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌మాజీచైర్మన్ అనిల్‌కుమార్, కొల్లకుంట అంజనప్ప, నాగరాజు, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## రాయల విగ్రహం ఏర్పాటు కోసం ధర్నా


ధర్నా చేస్తున్న బలిజసంఘం ప్రతినిధులు


భూమిపూజ చేస్తున్న వైస్‌చైర్మన్

**హిందూపురం, జనవరి 18 ప్రభాతవార్త :** ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం పట్టణంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట బలిజ సంఘం ప్రతినిధులు ధర్నా చేశారు. విగ్రహం ఏర్పాటు కోసం అనుమతి ఇవ్వడంలో నిబంధనల పేరుతో పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ధర్నా విషయం తెలుసుకున్న వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా అక్కడికి చేరుకుని వారితో మాట్లాడారు. అనుమతుల విషయం పక్కన పెట్టి భూమిపూజ చేద్దాము ఇప్పుడే పదండి అంటూ వారితో కలిశారు. తదుపరి ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా విగ్రహం ఏర్పాటు కోసం భూమిపూజ నిర్వహించారు. వీరికి మద్దతుగా టిడిపి, బిజెపి శ్రేణులు పాల్గొన్నాయి.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు - ఎంఎల్‌సి


సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌సి

**చిలమత్తూరు, జనవరి 18 ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి హిందూ పురం ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం చాగలేరు పంచాయతీ కేంద్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ వారిసమస్యలను అడిగితెలుసుకున్నారు.గ్రామంలో పాత బడిన పురాతన ఆలయాన్ని పరిశీలించిన ఎంఎల్‌సి దానికి పూర్వవైభవం తెస్తూ చరిత్రను కాపాడాలని అందుకు పురావస్తుశాఖ వారితో సంప్రదించి వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని స్థానిక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గనీ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, సర్పంచు జయలలిత, ఎంపిడిఓ రామ్‌కుమార్, ఆర్‌ఐ దుర్గేష్, కార్యదర్శి రామ్లానాయక్, వివిధశాఖల అధికారులు, వైస్ ఎంపిపి బయన్న, ఎంపిటిసిలు, సిచివాలయం ఉద్యోగులు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## దేశాన్ని గ్రీన్ భారత్‌గా మార్చడమే లక్ష్యం

-గ్రీన్ భారత్ ఫౌండేషన్ ఛైర్మన్ శంకర్‌నారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న గ్రీన్‌భారత్ ఫౌండేషన్ ఛైర్మన్ శంకర్‌నారాయణ

**పుట్టపర్తిటౌన్, జనవరి 18, ప్రభాతవార్త :** దేశమంతా పచ్చదనం నింపడమే గ్రీన్ భారత్ లక్ష్యమని గ్రీన్ భారత్ ఫౌండేషన్ ఛైర్మన్, ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు శంకర్‌నారాయణ పేర్కొన్నారు. బుధవారం సాయి అరామం అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తమ సంస్థ గోరంట్ల, చిలమత్తూరు తదితర మండలాల్లో పర్యావరణ పరిరక్షణపై పని చేస్తున్నామన్నారు. తాను వృత్తిరీత్యా ఉపాధ్యాయుడినైనా 30 యేళ్ళుగా పర్యావరణంపై పని చేస్తున్నానని, రాబోయే పదేళ్ళలో భావితరాల వారు ప్రాణవాయువును కొనే పరిస్థితి రాకుండా అందరూ పర్యావరణ పరిరక్షనకు నడుం బిగించాలన్నారు. ఇలాగే చెట్లను అడవులను నాశనం చేస్తే దగ్గరలోనే పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందన్నారు. తాము జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌తో కలిశామని, మీ లక్ష్యం గొప్పదనితమ వంతు సహకారం అందిస్తామని చెప్పారన్నారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో మొక్కలు విరివిగా నాటడం,వాటిపరిక్షణకు గ్రామకమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ హరిత విప్లవానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు, స్వచ్ఛంధ సంస్థలు, రాజకీయ నాయకులు ప్రజా సంఘాలను అన్ని వర్గాల ప్రజలను ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. అనంతరం డాక్టర్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ, పదవీవిరమణ పొందిన శంకర్‌నారాయణ లెక్కల మాస్టారు కాస్త మొక్కల మాస్టారుగా మారడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వాడకం నివారణకు ప్రకృతి పరిరక్షణ గ్రీన్ భారత్‌కు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

## నేడు ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

**గుడిబండ, జనవరి 18 ప్రభాతవార్త**

మండలంలోని పోలీస్‌స్టేషన్‌లో ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐప్రతాప్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ కేసుల్లో జప్తు చేయబడిన ద్విచక్ర వాహనాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలోబహిరంగ వేలం నిర్వహిస్తున్నామని, ఆసక్తిగల వారు 10 శాతం దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని, వేలం పాటలో వాహనాలను పొందిన వారు జిఎస్‌టితో కలిసి మొత్తం నగదును చెలి ంచి వాహనాన్ని పొందవలెనని తెలిపారు.

## రేణిమాకులపల్లిలో వైభవంగా శ్రీ మారెమ్మ దేవర


శ్రీ మారెమ్మ దేవత దేరకు హాజరైన వారితో కిటకిటలాడుతున్న రేణిమాకులపల్లి గ్రామం


శ్రీ మారెమ్మ దేవత అమ్మవారి మూలవిరాట్


దేవరకు హాజరైన జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

**ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేణి మాకులపల్లి గ్రామంలో స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పుష్యమాసం బహుళ ఏకాదశి బుధవారం శ్రీ మారెమ్మ దేవత ఊరి దేవర భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది.దేవరలో భాగంగామంగళవారం సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తి ఊరేగింపు మేళతాళాలమధ్య కొనసాగింది. బుధవారం తెల్లవారుజామున శ్రీ మారెమ్మ ఆలయంవద్ద తొలుత ఊరిదేవర పోతను బలిఇచ్చి అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు.

**దేవరలో పాల్గొన్న జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ యువనేత వై.భీమరెడ్డి :** శ్రీ మారెమ్మ దేవి ఊరి దేవర కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసీపీ యువనేత, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వై.భీమరెడ్డి పాల్గొన్నారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామ సర్పంచ్ బోయ రామాంజినేయులు, స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఘన సాగతం పలికారు. వారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా సర్పంచ్ వారిని సత్కరించారు.

## ఈకెవైసి చేసుకుంటేనే సంక్షేమ పథకాలు

**అగళి, జనవరి 18 ప్రభాతవార్త :** ప్రతి రైతు తప్పనిసరిగా ఈకెవైసి చేసుకోవాలని ఏఓ శేఖర్ నాయక్ తెలిపారు. ఈకెవైసి చేసుకోని వారికి ప్రభుత్వం నుంచి అందే సంక్షేమ పథకాలు వారి దరి చేరవన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్, రుణమాఫీ లాంటివాటితోపాటు అమ్మఒడి, చేయూత, ఆసరా లాంటివి ప్రజలకు చేరాలంటే ఈకెవైసి చేసుకోవాలన్నారు. ఇంకా మండలంలో 2వేల మంది ఇకెవైసి చేసుకోలేదని అందుకు చేసుకోని వారు రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని, లేదా మీసేవకు వెళ్లి ఇకెవైసి చేసుకోవాలన్నారు.

## కలెక్టర్‌ను కలిసి పరిస్థితిని వివరించిన తరువాతే నిర్ణయం..!

-పంచాయతీ అత్యవసర సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం

-వార్డు సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు


గ్రామ పంచాయతీలో జరిగిన అత్యవసర సమావేశ దృశ్యం

**ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త :** పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీవద్దగల సర్వే నంబర్ 560/ఎ/2లోని ఉరవకొండ హ్యాండ్ లూమ్స్ వీవర్స్ కో ఆపరేటివ్ ప్రొడక్షన్ అండ్ సేల్స్ సొసైటీ లిమిటెడ్‌కు ఇదివరకు కేటాయించబడిన 40 సెంట్ల స్థలం విషయమై కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా నడుచుకోవాలా లేక పంచాయతీకే స్వాధీనం చేసుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయమై నెలకొన్న సందిగ్ధతపై జిల్లా కలెక్టర్ సూచనల మేరకే ముందు వెళ్లాలని గ్రామ పంచాయతీలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. బుధవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన అత్యవసర సమావేశం జరుగగా ఉప సర్పంచ్ జి.వన్నప్ప, కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్, పలువురు వార్డు సభ్యులు హాజరయ్యారు. అజెండాలోని అంశమైన సొసైటీ కేటాయించబడిన స్థలంలో అనుమతించిన భవన నిర్మాణానికి ప్లాన్‌ను రెన్యూవల్ చేయడానికి గత 2018 మే 30న పెట్టుకున్న అర్జీపై 2022 డిసెంబర్ 8న జరిగిన సమావేశంలో తిరస్కరిస్తూ చేసిన తీర్మాణంను ఎందుకు రద్దు చేయకూడదో డీపీఓ ద్వారా జనవరి 11న జారీ చేయబడిన షోకాజ్ నోటీసుపై చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కార్యదర్శి గౌస్ సాహెబ్ సభ్యులకు వివరించారు. దీంతో ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వార్డు సభ్యుడు చేజాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ విషయమై ఇదివరకే వెలువడిన హై కోర్టు ఉత్తర్వులను అమలు చేయడమే మంచిదని లేకుంటే కోర్టు దిక్కరణపై పాలకవర్గం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందేమోనన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. దీన్ని వ్యతిరేకించిన వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, పి.శర్మస్, వి.వాసుదేవుడు పంచాయతీ స్థలాలన్నీ ఇలా ఒకే వ్యక్తికే దారాదత్తం చేయడం సమంజసం కాదని స్థలంలో ఇప్పటివరకు ఎలాంటి నిర్మాణాలు జరుగలేదు కాబట్టి తిరిగి పంచాయతీ స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరగా సర్పంచ్ మీనుగ లలితతోపాటు టీడీపీ వార్డు సభ్యుడు యం.రామాంజినేయులు ఏకీభవించారు. దీంతో అనుకూల, వ్యతిరేక వార్డు సభ్యుల మధ్య కొద్దిసేపు వాదనలు కొనసాగగా డీపీఓ, కలెక్టర్‌లవద్దకు అందరూ కలిసి వెళ్లి వాస్తవ పరిస్థితులను వివరించి వారి సూచనల మేరకు చర్యలు తీసుకుందామని నిర్ణయించి సమావేశం ముగించారు.

## పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహారంపై శ్రద్ధ వహించండి

**శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జనవరి 18, ప్రభాతవార్త**


అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలతో డాక్టర్ నివేదిత

పుట్టపర్తి పట్టణ పరిధిలోని కుమ్మరపేట, చిత్రావతి రోడ్డు నందు గల అంగన్‌వాడీ కేంద్రాలను జిల్లా ఎన్‌సిడి మరియు ఆర్‌బిఎస్‌కె కార్యక్రమం అధికారి డాక్టర్ నివేదిత బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, పౌష్టికాహారం గురించి సంబంధిత అంగన్‌వాడీ కార్యకర్తలతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని, అంగన్‌వాడీ కేంద్రం నందు జరుగు టీకా కార్యక్రమం గర్భవతులకు, బాలింతలకు ఇచ్చు పౌష్టికాహారం వాటి విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, ఆరోగ్య కార్యకర్త సూర్య, శేఖర్, వీరచిన్నమ్మ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు సుజాత, శశికళ, ఆశా కార్యకర్తలు నాగమణి, నాగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేపల పెంపకానికి చెరువు వేలం పాట

**గుడిబండ, జనవరి 18 ప్రభాతవార్త :** మండలంలోని రాళ్లపల్లి గ్రామ పంచాయితీ మదిగుబ్బ చెరువులో చేపల పెంపకానికి గురువారం వేలం పాట నిర్వహించనున్నట్లు ఈఓఆర్డి నాగరాజు నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేలంపాటలో పాల్గొనే వారు పంచాయితీకి ఎలాంటి బాకియలు ఉండరాదని, పంచాయితీ వారు నిర్ణయించిన ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని, అర్హులైన ఆసక్తిగల వారు వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

## 'అనంత సంకల్పం' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయండి

**- విద్యాశాఖ అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి- వెంకటాంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ - గంజికుంట, రాగులపాడులో సచివాలయం, నాడు-నేడు పనుల పరిశీలన**

ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త

10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొంటున్న విద్యార్థులందరూ వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు 'అనంత సంకల్పం' పేరిట చేపడుతున్న కార్యక్రమాన్ని తూచ తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఎంఈఓ, ఉపాధ్యాయులకు సూచించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలంలో బుధవారం కలెక్టర్ పర్యటించారు. తొలుత రాగులపాడు గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెంకటాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో కాసేపు మాట్లాడి పాఠ్యాంశాల్లో విషయ పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలలో వెనుకబడుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల ముగిసిన తరువాత గ్రామస్థాయిలోనే విద్యార్థులకు విద్యా వాలంటీర్ల ద్వారా రోజు వారీ పాఠాలు రివిజన్ చేయించాలని సూచించారు. వజ్రకరూరు మండలంలోని తండాల నుండి గిరిజన బాల బాలికలు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఎడ్యుకేషన్ సెక్రెటరీను ఆదేశించారు. అనంతరం గంజికుంట గ్రామం లోని సచివాలయం-2ను తనిఖీ చేసిన కలెక్టర్ సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్ ఆర్డీఓ జె.రవీంద్ర, జెడ్పీ సీఈఓ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ అనీల్ కుమార్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంఈఓ ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

## ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ

గోరంట్ల, జనవరి 18 ప్రభాతవార్త

గతంలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌ను జగనన్న అభివృద్ధి చేస్తున్నారని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వెంకటరమణపల్లి పంచాయతీలోని వెంకటరమణపల్లి, నల్లన్నపల్లి, పెరుమాళ్లపల్లి గ్రామాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. శెట్టిచిన్నంపల్లిలో వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. శెట్టిచిన్నంపల్లి గ్రామంలో తాగునీటి సౌకర్యార్థం జెజెఎం శుద్ధనీటి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప స్వగ్రామమైన పెరుమాళ్లపల్లిలో సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు బాణసంచా పేల్చుతూ ఆపిల్ పండ్ల హారంతో, శాలువాలతో మహిళలు హారతులు పడుతూ ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అశ్వర్థరెడ్డి, శ్యాంసుందర్, ఉమాశంకర్‌రెడ్డి, శివారెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, ఎంపిడిఓ రఘునాథగుప్తా, తహశీల్దార్ రంగ నాయకులు, సిఐ సుబ్బ రాయుడు, ఎఓ మహబూబ్‌బాష, ఎఇ కృష్ణ శ్రీనివాసులు, హౌసింగ్ ఎఇ జగదీష్, వైస్ ఎంపిపి నాగభూషణంరెడ్డి, కొండల రాయుడు, వైశాలి, జయ శంకర్‌రెడ్డి, లక్ష్మీనరస్ప, పోతుల రామకృష్ణారెడ్డి, రాజేంద్రప్రసాద్, చిట్టా తులసికుమార్, అతావుల్లా, ఇదయతుల్లా, మిక్చర్ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి (సమర), ముసలరెడ్డి, నర్సిరెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



శుద్ధ నీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## ప్రజా సంక్షేమమే సీఎం జగన్ సంకల్పం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 18 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 47వ డివిజన్‌లో బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ దుర్గాదేవి, సాయంత్రం రాజీవ్‌కాలనీలో సర్పంచు ఆశాభీలతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని త్వరితగతిన ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపటిన మహా సంకల్ప పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను చూసి చలించి అధికారంలోకి రాగానే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి నవరత్నాలు పథకాలను తీసుకొస్తామని ఇచ్చిన మాట మేరకు నవరత్నాల పథకాలను ప్రతి గడప వద్దకు అందిస్తున్న ఘనతను సాధించారన్నారు. ఒక పక్క అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను సమపాలలో చేపడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న విప్లవాత్మక పథకాలు నేడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుండటం తెలుగు వారంతా గర్వించదగ్గ విషయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలతో తమకు భవిష్యత్తు లేదన్న భయంతో ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై రోజుకో కుట్రకు తెర లేపుతున్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా మద్దతుతో అవన్నీ తిప్పికొట్టి 2024 ఎన్నికల్లో మరోసారి వైకాపా అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలోనగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్, రహంతుల్లా, సుజాత, జిల్లా వక్స్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్‌రిజ్వాన్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, నాయకులు ఆలమూరు శ్రీనివాసరెడ్డి, పెన్నోబలేసు, రాధ, దేవాంగం రామయ్య, విజయ్, హుస్సేన్, దాసరి గోవిందు, జావిద్, సాదిక్, పసలూరి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

## పోలీస్ విధుల్లో నైపుణ్యత అవసరం - సమీక్ష శిక్షణలో ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తి, జనవరి 18, ప్రభాతవార్త

పోలీసు విధిల్లో నైపుణ్యం కలిగి ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్ పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి పోలీస్ పరేడ్ మైదానంలో ఎఆర్ పోలీస్ మొబలైజేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 17నుండి ఫిబ్రవరి 2 వరకు 17 రోజుల పాటు పోలీస్ సమీకరణ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఎస్పి రాహుల్ దేవ్ సింగ్, ఎఎస్పి కె.వి.రామకృష్ణప్రసాద్‌లు పాల్గొని ఎఆర్ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ప్రతి సంవత్సరం పోలీసు వ్యవస్థలో ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ కార్యక్రమాన్ని ఆనవాయితీగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు విధుల్లో చేరే ముందు తీసుకున్న శిక్షణను మరోసారి మననం చేసుకునే విధంగా ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. విధుల్లో నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండేలా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ రకాల విధులకు సంబంధించి పివిఎస్ఓ డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, డ్రైవర్లు, స్పెషల్ పార్టీ జనరల్ నిర్వహిస్తున్న ఏఆర్ సిబ్బందికి వారి విధుల్లో భాగంగా ఫైరింగ్ కవాతు,మాబ్ కంట్రోల్ విఐపి బందోబస్తు మొదలైనవాటి లో పునః శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం ఈనెల 26న జరుగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు పరేడ్ మైదానంలో ముందస్తు ఏర్పాట్లను వారు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్పి, ఎఎస్పిలతో పాటు ఎఆర్‌డి ఎస్పి విజయ్‌కుమార్, పుట్టపర్తి డిఎస్పి యశ్వంత్ కుమార్, అడ్మిన్ ఆర్ఐ టైటాస్, ఇతర ఆర్ఐలు, ఎఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీసులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న పోలీసులు

## సంక్షేమ పథకాల సృష్టికర్త, నందమూరి తారక రామారావు

**- ఎన్టీఆర్ అడుగు జాడల్లోనే నారా చంద్రబాబునాయుడు - ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**

పెనుకొండ, జనవరి 18 ప్రభాతవార్త

నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారధి ఆధ్వర్యంలో తెలుగు దేశంపార్టీ కార్యాలయంలో తెలుగు దేశం జెండా ఎగురవేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగు దేశం పార్టీ శ్రేణులు ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిళ్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా బికె నాయకులు, కార్యకర్తలు తేదేపా శ్రేణులతో కలిసి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమర్‌రహే, ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం అని కార్యకర్తలను నినదించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బికె.పార్థసారధి మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 35 సంవత్సరాలుగా పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించి చరిత్ర సృష్టించిన మహానీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. దేశ చరిత్రలోనే మొట్టమొటి సారిగా మన రాష్ట్రంలో కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రెండు రూపాయల కిలో బియ్యం బలహీన వర్గాలకు పక్క గృహాలు, ఆప్కో ద్వారా పేదలకు చీరలు ధోవతిలు అందించి పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మహోన్నతమైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, నియోజక వర్గస్థాయి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న బికె, తెలుగుదేశం శ్రేణులు



ర్యాలీగా వస్తున్న టీడీపీ శ్రేణులు

## ఎన్‌టిఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

**- మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి**

తాడిపత్రిఅర్బన్, జనవరి 18 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎన్‌టిఆర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని నూతన కూరగాయలమార్కెట్ వద్ద వున్న ఎన్‌టిఆర్ విగ్రహానికి జె.సి ప్రభాకర్‌రెడ్డి పూలమాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌టి రామారావు నటుడిగా, నాయకునిగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారన్నారు. రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపచేసిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. బడుగు, బలహీనవర్గాల కోసం కూడు, గూడు, గుడ్డ నినాదంతో అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసి అందరి మన్ననలు పొందేలా చేశారు. పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం అమలు చేశారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలను దేశంలోని మిగిలిన రాష్ట్రాలు కూడా పరిశీలించి అమలు చేస్తున్నాయన్నారు. తిరిగి తెలుగు దేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి కౌన్సిలర్లు, పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

## ఆలయాల అభివృద్ధికి పాటుపడండి.. ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

**శ్రీ భోగేశ్వరస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం**

పామిడి, జనవరి 18 ప్రభాతవార్త

చారిత్రాత్మక ఆలయాలైన శ్రీ భోగేశ్వరస్వామి, శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయాల అభివృద్ధికి పాటుపడాల్సిన అవసరం ఎంతైనావుందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయం నందు బుధవారం జరిగిన శ్రీ భోగేశ్వరస్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయాల ధర్మకర్తల మండలి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈఓ విజయ్ కుమార్ చైర్మెన్ మురళీధరగుప్తా, సభ్యులు కే.సి.నారాయణమూర్తి, వెంకట్రాముడు, కవిత, భాస్కర్‌రెడ్డి, యంగమ్మలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం చైర్మెన్‌గా ఎన్నికైన మురళీధర్‌గుప్తా మాట్లాడుతూ ఆయల కమిటీ పాలకవర్గ సభ్యులు, ఈఓల సమన్వయంతో ఆలయాన్ని అభివృద్ధి చేయటానికి కృషి చేస్తానని తెలియజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి సత్కరించగా ఆయన స్వాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్, వైసీపీ ముఖ్యనేత పెమ్మక చెన్నకేశవరెడ్డి, నాయకులు జానకిరామిరెడ్డి, జోజోడే కుమార్, ఆర్.సి.వెంకట్రామిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, జవల్కర్ రవికుమార్, వెంకట్రాముడు, అర్చకులు సోమశేఖర్‌శర్మ, రాముస్వామి, అనీల్‌స్వామి, చంద్రస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ధర్మకర్తల మండలి కమిటీతో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి.

## మంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- నేడు కటారుపల్లికి మంత్రి రోజా రాక - మంత్రి చేతుల మీదుగా వేమన విగ్రహం ఆవిష్కరణ**

గాండ్లపెంట, జనవరి 18, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన యోగి వేమన జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు నేడు గురువారం మండలంలోని కటారుపల్లి గ్రామానికి విచ్చేయుచున్న రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ బస్వంత్ కుమార్ పర్యవేక్షించారు. మంత్రి రాక సందర్భంగా కటారుపల్లిలో టూరిజం అధికారులు చేపడుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యంగా వేమన ఆలయంలో మంత్రి చేత ఆవిష్కరింపజేస్తున్న వేమన విగ్రహం, సభావేధిక, రహదారి పనులు తదితర పనులను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా జిల్లా కలెక్టర్ వేమన ఆలయాన్ని సందర్శించారు. అనంతరం స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మంత్రి సభా వేదిక ప్రాంగణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న పనుల గురించి సంబంధిత అధికారులతో చర్చించారు. ముఖ్యంగా కటారుపల్లి క్రాస్ నుండి మంత్రి వెళ్ళే మార్గం మధ్యలో రహదారి పనులు బాగా చదును చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రాత్రి పర్యటన సందర్భంగా వచ్చే ప్రేక్షకుల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్‌డిఓ రాఘవేంద్ర, డిఈఓ మీనాక్షి, టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, కదిరి డిఎస్పి భవ్య కిషోర్, రూరల్ సిఐ శంకర్ నాయక్, స్థానిక ఎస్సై మల్లికార్జునరెడ్డి, తహసిల్దార్ రవికుమార్, ఎంపిడిఓ అంజనప్ప, ఎంపిపి జగన్‌మోహన్, మాజీ జెడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు శంకర్‌నాయుడు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి రాక ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## ఇంటింటికి సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**

తాడిపత్రిరూరల్, జనవరి 18 ప్రభాతవార్త

ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సజ్జలదిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనం, రైతు భరోసా కేంద్రం, మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అనంతరం అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం నవరత్నాలు - పేదల ందరికి ఇళ్లు పథకం కింద మంజూరైన ఇంటి పట్టాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, సజ్జలదిన్నె సర్పంచు నీరజలు లబ్దిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, తహశీల్దార్ మునివేలు, ఎంపిడిఓ రంగారావు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## స్ట్రాంగ్‌రూమును తనిఖీ చేసిన జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప

గుత్తి, జనవరి 18 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలో ఈ నెల 22న జరగనున్న పోలీసు అభ్యర్థుల ఎంపిక ప్రవేశ పరీక్ష నేపథ్యంలో బుధవారం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమును జిల్లా ఎస్పి డాక్టర్ పక్కీరప్ప పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 22 వేల మందికిపైగా అభ్యర్థులు పరీక్షలు వ్రాస్తుండగా జిల్లా కేంద్రంలోని జెఎన్‌టియు, గుత్తి పట్టణంలోని 7 కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసుస్టేషన్‌లో ప్రశ్నాపత్రాలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమును జిల్లా ఎస్పి తనిఖీ చేశారు. ఆయనతో పాటు స్థానిక సిఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐ శ్రీనివాసులు, తదితరులు వున్నారు.



స్ట్రాంగ్‌రూమును జిల్లా ఎస్పి తనిఖీ చేస్తున్న దృశ్యం

## అధైర్యపడకండి అండగా ఉంటాం

**- ఎమ్మెల్యే దుద్దుకుంట, రాష్ట్ర సిఇసి సభ్యుడు సోమశేఖర్ రెడ్డి**



మృతదేహానికి పూలమాలలు వేస్తున్న రాష్ట్ర సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువు, జనవరి 18, ప్రభాతవార్త

కొత్తచెరువు మండల ఉపాధ్యక్షురాలు దంగల సరళ భర్త, రైతు అయిన దండగల రామచంద్ర మంగళవారం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న విషయం విధితమే. ఈ విషయం తెలుసుకున్న వైకాపా రాష్ట్ర సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి, పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలు వేరువేరుగా పరామర్శించి అధైర్యపడకండి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతుడు రామచంద్ర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వారు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన పరిహారాన్ని సత్వరం అందేలా కృషి చేస్తామన్నారు. బిసి నాయకుడు రామచంద్ర మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి అన్ని విధాల పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు. వీరి వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ భీమా పేదలకు ధీమా..

**- మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి**

అనంతపురం సిటీ, జనవరి 18 ప్రభాతవార్త

వైఎస్ఆర్ భీమా పేదలకు ధీమాగా నిలుస్తోందని అనంతపురం మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 24వ డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీకి చెందిన ఆదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి వైఎస్ఆర్ భీమా వర్తించడంతో రూ.లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరైంది. తక్షణ సహాయంగా రూ.10వేల నగదును బుధవారం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, స్థానిక కార్పొరేటర్ సంపంగిరామాంజినేయులు, బాధిత కుటుంబానికి అందించారు. కుటుంబానికి ఆసరాగా నిలవాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహజ మరణానికి రూ.లక్ష, ప్రమాద వశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు, ప్రమాద భీమా ద్వారా బాధిత కుటుంబాలకు వారు పేర్కొన్నారు. సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శి ఆదినారాయణ, మహిళా పోలీస్‌ప్రభావతి, వాలెంటీర్ మున్నీ తదితరులు పాల్గొన్నారు.

## మీ సాయంకాలాన్ని మరింత సరదాగా మార్చేందుకు సరికొత్త కథాంశంతో శుభస్య శీఘ్రం అంటూ వస్తున్న జీ తెలుగు

అనంతపురం కల్చరల్, జనవరి 18 ప్రభాతవార్త

ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్‌తో భిన్నమైన సీరియల్స్ తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న ఛానల్ జీ తెలుగు. కొత్తదనం నిండిన కామెడీ, డాన్స్, సింగింగ్ షోలు, ఆసక్తికర మలుపులతో సాగుతున్న సీరియల్స్ టెలివిజన్ రంగంలో దూసుకుపోతోంది. అదే ఉత్సాహంతో నూతన సంవత్సర, సంక్రాంతి కానుకగా ఇప్పుడు శుభస్యశీఘ్రం అంటూ మరో కొత్త సీరియల్‌తో మీ ముందుకు రాబోతోంది. ఇది ఆర్థిక అసమానతలు, ఆత్మాభిమానం మధ్య జరిగే సంఘర్షణగా తెరకెక్కుతున్న ప్రేమకథ, మహేష్‌బాబు-కృష్ణప్రియ ప్రధాన పాత్రలలో నటించిన శుభస్య శీఘ్రం ఈ నెల 23 నుంచి ప్రతిరోజు రాత్రి 7 గంటలకు ప్రసారం కానుంది. ఒక మధ్య తరగతి తల్లికి అండగా ఉండే కూతురు తన కుంటుంబాన్ని ఆపదల నుంచి ఎలా కాపడుకుందనే ఆసక్తికర కథాంశంతో తెరకెక్కిన సీరియల్ శుభస్య శీఘ్రం. కలవారి అబాయి రాధాగోవిందు మహేష్ కుటుంబ బాధ్యతలను తలకెత్తుకునే ధైర్యం గల ఆడపిల్ల కృష్ణగా కృష్ణప్రియ జీ కుటుంబంలోని అడుగు పెడుతున్నారు. కుటుంబ సమేతమే ప్రధానంగా భావించే హీరో జీవితంలో కృష్ణ ఎంట్రీతో ఏం జరిగింది..? ద్వేషంగా మొదలైన పరిచయంలో ప్రేమ ఎలా చిగురించింది.? ఉప్పు, నిప్పులా ఉండే వారిద్దరిని ప్రేమ ఎలా ఒకటి చేసింది..? అనేది తెలుసుకోవాలంటే ఈ నెల 23 వరకు వేచి చూడాల్సిందే. అంతేకా కుండా బుల్లితెరపై ఎన్నో ~~ఏళ్లుగా ప్రేక్షకులను మెప్పి~~ స్తున్న సాంద్ర జయచంద్రన్, భావన, ఉమాదేవి, ఈ సీరియల్స్‌లో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. శుభస్య శీఘ్రం ప్రారంభంతో మీ అభిమాన సీరియల్స్ దేవతలారా దీవించండి సాయంత్రం 6 గంటలకు, రాధమ్మ కూతురు సాయంత్రం 6:30 గంటలకు ప్రసారం కానున్నాయి. శుభస్య శీఘ్రం జనవరి 23 రాత్రి 7 గంటలకు ప్రేక్షకులను అలరించేందుకు రానుంది.. మీ జీ తెలుగులో..



శుభస్యశీఘ్రం సీరియల్ పోస్టర్

## ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తాం - మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, జనవరి 18, ప్రభాతవార్త

టిడిపి వ్యవస్థాపకుడు, సంక్షేమ పథకాల ఆద్యుడు ప్రజల్లో నిలిచిన ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పలువురు రక్తదానం ఇచ్చారు. అనంతరం పల్లె విలేకరులతో మాటాల్డఉతూ, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందన్నారు. బడుగు వర్గాల్లో రాజకీయ చైతన్యం తెచ్చి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, రెడ్డి, కరణం వ్యవస్థను రద్దు చేశారని గుర్తు చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్, బడుగు బలహీన వర్గాల కోసమే కోట్ల ఆదాయం ఉన్న సినీ రంగాన్ని వదిలి పార్టీ పెట్టారన్నారు. రాబోయే ఎన్నికలలో టిడిపి విజయం ఖాయమని, ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రత్నప్పచౌదరి, బొమ్మయ్య, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్, కరణం సుబ్రహ్మణేశ్వర రావులతో పాటు ఆరుమండలాల కన్వీనర్లు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె, తెదేపా నాయకులు

## సమస్యల పరిష్కారానికే "గడపగడపకు మన ప్రభుత్వం" - ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తి, జనవరి 18, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికే ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డి "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి సచివాలయం-1 పరిధిలో పెద్దబజార్ (రెండవవార్డు) నందు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటిని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి